ఎస్టేటుల్యాండుల‌క్టు తీర్పులు

# "ఎస్టేటు నిర్వచనం"

## ఇనాంభూములు - హైకోర్టుతీర్పులు

పెళ్లకూరు చంద్రశేఖరరెడ్డిగారు, ఎకీలు.

మద్రాసు ఎస్టేటు ల్యాండు యాక్టులోని 3 వ సెక్షనులో "ఎస్టేటు" పద నిర్వచనమున్నది. "ఇనాం గ్రామం"కూడా ఎస్టేటని పై సెక్షనులో చేర్చానబడియున్నది. సదరు శాసనమునందు 6 వ సెక్షనులో "కరాయితీ హక్కు" సంక్రమణ మును గురించి ఇవ్విధముగా చెప్పబడియున్నది. "ఈ శాసనము అములులోకి వచ్చే నాటికి ఎస్టేటులోని "రయతీభూమి"ని స్వాధీనముగాగల ప్రతి రైతున్ను లేక ఈ శాసనాంతరము భూస్వామువలన ఎస్టేటులోని రయతీభూమిని స్వాధీనము పొందిన ప్రతి రైతున్ను [illegible]

[illegible]

ఈ అపీలును హైకోర్టులో చీఫ్ జస్టిసు లీచ్ దొరగారున్ను, జస్టిసు కుప్పుస్వామి అయ్యర్‌గారున్ను తీర్మానముచేసిరి. చీఫ్ జస్టిసుగారు 1944 సం. నవంబరునెల తే 27 దిన చెప్పిన తీర్పులోని ముఖ్యాంశముల నిట నుదహరించడమైనది.

ఈ మకానికి అగ్రహారం ఇనాంగా యిచ్చిన సమయములో మంజూరు చేయబడిన "సన్నదు" కనపించనందున, ఈ ఇనాం ఏట్టి పద్ధతులమీద దత్తము చేయబడినది అనే విషయాన్ని 1861 సం. లో ఇనాం కమీషనువారి యెదుట మరము తరఫున [illegible]

[illegible]

# యుద్ధ బాండ్లు
## నాటకం టిక్కెట్లకు నిర్బంధాలు

నవంబర్ 22 తేదీ అర్ధరాత్రివేళ కొల్లూరు పిర్కా రివిన్యూ యినస్పెక్టరుగారు దోసేపూడివచ్చి 'వార్ ఫండు నాటకం టిక్కెట్లు' కొనవలసిందిగా రైతులను నిర్బంధపరిచారు. టిక్కెట్లు కొనకపోతే చూసు అని బెదిరిస్తున్నారు. దీని విషయమై జిల్లా కలెక్టరుగారు విచారించి, తిరోగ్గి కార్యకలం. మీది నిర్బంధముచేసిన యినస్పెక్టరుపై చర్యతీసుకోవాలి. యికముందు యిట్టిపెదిరింపులు జరగకుండాచూచాలి లేనిచో మీదరైతులకు దిక్కు ఏదీ?

—ఒకరు.

* * *

తెనాలి డివిజనల్ ఆఫీసరుగారు కొల్లూరులో మకాంవేసి "యుద్ధ బాండ్లు" వసూలుచేస్తున్నారు. ఆయనగారు మాపూరు వచ్చిన సమయంలో, ఇంటి వద్దలేని రైతులను, కాకీలను పంపారు తెనాలి రావాలని. నోటీసు నకలు యివ్వలేదు. [illegible]

## కాకినాడ

[illegible]

[illegible] యనాంగా మంజూరు చేయబడలేదో. సదరు ఇనాంకు సంబంధించిన భూములు "ఎస్టేటు" భూములు కావని ఒప్పుకొంటూ, ఈకేసుకు సంబంధించిన అగ్రహారం సంపూర్ణంగా ఇనాం గ్రామమని వాదన చేసినారు. అపెల్లెంటు వాదన అంగీకరించ బడలేదు.

ఈపరిస్థితులలో, ఈ ఇనాం వాకిరీ ఇనాం అని రెస్పాండెంటు చేసిన వాదనమగురించి విమర్శచేయ నుద్యుక్తులము కానవసరములేదు. ఇనాం రిజిష్టరులో సమూదయిన అంశములు, పైవాదనకు అంకితముగా విరుద్ధమని మాత్రము చెప్పదగును. అపీలును. ఖర్చులతో డిస్ మిస్ చేయబడినది.

### మరొకతీర్పు

తులాబంధు అబెమ్మ అపీలులో చేయబడిన "ఎస్టేటు" సిద్ధాంతము ఈసంవత్సరము సత్తి సూరిరెడ్డి అపీలులో బలపరచబడింది. పైసెమ్మ యావత్తు గ్రామం, ఇనాంగా యివ్వబడినదనే విషయము [illegible] రైతులే రుజువు చేసుకోవలెనని తీర్పు చెప్పబడింది. ఈ అపీలును చీఫ్ జస్టిసు లీచ్‌దొరగారున్ను, జస్టిసు లక్ష్మణరావుగారున్ను తీర్మానము చేసినారు.

[illegible] ప్రవర్తించుటకు తీర్మానించబడింది. మండలికి ఎ. వి. రామారావుగారిని అధ్యక్షులుగను, వి. సీతారామమూర్తిగారిని కార్యదర్శిగను యెన్నుకొన్నారు.

(ఓ.వి.)

## సత్తెనపల్లి

"కరభయ్యగుప్త హిందూ హైస్కూలు హెడ్ మాస్టరుపై ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టు విద్యార్థి సంఘ కార్యదర్శి 17-11-43 ప్రజాశక్తిలో అసత్యారోపణలు చేశారు. రాజమండ్రి పేపరు మిల్లునుండి ఎంతో కాలపు తెలపులో తెప్పించిన 41 రీములు విద్యార్థులకు కంట్రోలు దరకే యిచ్చారు. సెప్టెంబరులో బెజవాడలో ఎ. వి. రాజు కంపెనీ వారివద్దనుండి తెప్పించిన 30 రీములలో 9 రీములు క్వార్టర్లీ పరీక్షలకై (ప్రశ్నాపత్రములు, అన్సరు పేపర్లుకు) ఉచితంగానేయిచ్చి, మిగతా 21 రీములు, రానున్న పరీక్షలకై నిల్వయుంచారు. నిజం తెలుసుకోకుండా నిందించటం భావ్యంకాదు" అని ఒక విలేఖరి వ్రాస్తున్నాడు.


## పక్షవాతమునకు-

PARALYSIS CURE (Regd)

మా మందు అమోఘంగా పనిచేస్తుంది. అవ్యాధి రాకనుండి మిమ్ములను విముక్తులచేయును. పిగులు పడవలసినరంలేదు. వారం మందు రు 5-0-0.

డాక్టరు బొమ్మా కేశవులు

(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.

ఈశ్వర్సు

రత్నపురుష లేహ్యం

బలము,యౌవనముకు

(అన్నిషాపులలోను)

## సు ప్రసిద్ధ ఆయుర్వే దౌషధములు

దివ్యసుధ:—

గర్భిణీ స్త్రీల సమస్త వ్యాధులకు.

దివ్యామృతము :—

కీళ్ల నొప్పులు మొదలగు వ్యాధులకు.

జ్వరసుధ :—

సమస్త జ్వరములకు.

అజీర్ణసుధ :—

సమస్త అజీర్ణ వ్యాధులకు.

సుధా కస్తూరి వటి :—

చలిజ్వరము మొదలగు వానికి.

N. B. ఇదిగాక ఇంకను మావద్ద 250 రకముల మందులు, మా వైద్యగ్రంథములు కలవు.

వలయువారు. డాక్టర్

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు,

రాజమండ్రి.

## గొప్ప సాముద్రికులు * ★ ★

అమెరికా, ఆఫ్రికా దగిదర ఖండములలో ప్రఖ్యాతికెక్కిన ప్రపంచ నె సంచార మొనర్చిన ప్రొఫెసర్ గోవిందన్ బి. ఏ.

ల్లూ (వైదిక శాస్త్రమునందు) ఎం. ఎ. బి. ఎస్. అండ్ ఎస్. ఎం. డి.

రు (యు. ఎస్. ఎ.) ప్రస్తుతము నెల్లూరు కొచ్చియున్నారు. [illegible]



[illegible]

## ఎస్టేటు ల్యాండుఆక్టులో ఇనాముల సవరణ

నెల్లూరుజిల్లా జమీను రైతుసంఘ తీర్మానాలు.

రైతుసంఘ కార్యవర్గ సమావేశము నాయుడు పేటలో యీనెల 8 తేది జరిగింది. చుట్టుపట్ల రైతులు వందలాదివచ్చి తమ కష్టాల చెప్పుకున్నారు.

తీర్మానాలు.

(1) ఇరిగేషన్ బిల్లును శాసనముగా ప్రభుత్వం ప్రకటించినందులకీ సభవారు తమ సంతోషాన్ని ప్రకటిస్తూ జిల్లా జమీను రైతుసంఘమువారుయిదివరలో సదరు చట్టమునుగురించి సూచించిన సవరణలు వుండనిలో రైతులకు ఆచరణలో చాలా యిబ్బందులేర్పడుతవిగాన యిప్పుడైననూ ఆ సవరణలను యీ చట్టములోచేర్చి, తక్షణం దాన్నిప్రకటించి, ప్రత్యేకోద్యోగిని నియమించి కార్యక్రమానికి ప్రారంభించాలని కోరుచున్నారు.

(2) ఈ రాజధానిలో యినాంగ్రామాలన్నిటిని ఎస్టేటుక్రింద పరిగణిస్తూ 1936 సం. లో ఎస్టేటు ల్యాండుఆక్టులో సవరణతేబడి దాని ప్రకారం 7 185 ఏ. ప్రకారం ట్రిబ్యునల్ యేర్పడి దాని విచారణలో కొందరు యినాందార్లు పిటిషన్నుకూడా యిచ్చారు. ట్రిబ్యునల్ తీర్పుయికూడాయిచ్చివున్నవి. కాని చెరిమిల్లా హైకోర్టువారు యినాం గ్రామాదుల్లో కొన్ని మైనరుయినాంలు వున్నందున పూర్తిగ్రామం యినాంగ్రామంక్రింద చేరనట్లు పరిగణిస్తూ అలాటి గ్రామాలు యెస్టేట్లక్రిందకు రావని తీర్పులుయిచ్చారు. యీ కారణంతో శ్రోత్రియందార్లందరూ రైతులను వెళ్ళగొట్టి రైతుస్వాధీనములోని భూములను ఆక్రమించుకోవాలని తీవ్రప్రయత్నాలు చేయుచున్నారు. గనుక ప్రభుత్వం వెంటనే సదరుహైకోర్టు తీర్పులు యినాంగ్రామాల కన్వయించకుండా చట్టాన్ని సవరించవలెననియూ

(3) కాంగ్రెసు ప్రభుత్వం చేసిన మద్యనిషేధ చట్టాన్ని తక్కినజిల్లాలకుకూడావ్యాపింపచేయకుండా నేల్పుటాక్సును తమ యిష్టానుసారం పెంచుకొనియూ, అమలులోవున్న నాల్గు జిల్లాలలోకూడా మద్యపాన నిషేధ శాసనాన్ని రద్దుపరచినందులకీ సభవారు ప్రభుత్వచర్యను ఖండిస్తూ తక్షణం మద్య నిషేధశాసనాన్ని తిరుగా అమలు పరుస్తూ రాజధాని కంతటికిన్నిగూడ అన్వయించునట్లు చేయాలని కోరుచున్నారు.

(4) పల్లెటూళ్ళలోఏమాత్రము శక్తిలేక, అప్పులపడి నానాబాధలనుభవించే పేదరైతులనుకూడా యుద్ధ బాండ్లు తీసుకొమ్మని క్రిందిఉద్యోగులు నిర్బంధించు నట్లు తెలియుచున్నది. గాన అట్టిచర్యలనీసభవారు ఖండిస్తూ, అట్టిచర్యలు జరుగకుండా చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుచున్నారు.

రావిపాటి మహానందచౌదరి,
ప్రధాన కార్యదర్శి.

---

## జోషీమతం పుచ్చుకోనందుకు ఉద్యోగమునుండి బర్తరఫ్!

వాములపాములో ప్రయివేటుగా స్కూలు పెట్టుకున్న పరిమి భాస్కరరామశాస్త్రి జోషీమతము పుచ్చుకో నిరాకరించినందున జోషీ శక్తిబృందం ఉద్యోగమునుంచి వదిలిపొమ్మని చెప్పారట. -ఐ.పి

## ఏలూరు

పట్టణజాతీయ యువజన సంఘ సభ్యులు 27 తేది సాయంత్రం 6 గంటలకు, 6 వ పేట వ్యాయామ సంఘ భవనములో, శ్రీ కమ్మిం మాణిక్యారావు గారి అధ్యక్షతన సమావేశమై పట్టణ సంఘముకు శ్రీ బోమంచి యజ్ఞన్నశాస్త్రి (యం. ఏ. బి. యల్.) గారిని అధ్యక్షులుగను. కె. వెంకటేశ్వరరావు (బి.ఏ). సక్కా చిన వెంకయ్యగారలను కార్యదర్శులుగను, డాక్టర్ మహమ్మద్ హనీఫ్. షొండ నారాయణ, మోర్త జనార్దనరావు, మల్లారపు శరభయ్య, కోడుకొండ నాగేశ్వరరావుగారలను కార్యవర్గ సభ్యులుగను యెన్నుకొన్నారు. (ఐ.పి.

• • •

నావల్ల తాలూకాలో పుసులూరు, కొమ్మూరు, పెదక్కిపల్లి గ్రామములందు నూతనముగా జాతీయ యువజన సంఘములు నెలకొల్ప బడినవి. (ఐ.పి.)

---

మనిషికీ - మనిషికీ మధ్య
దాటరాని అంతర్యాలు - తీర్చుకోరాని విభేదాలు
ఈ సంఘర్షణలో - హాలాహల అమృత - ఆవిర్భావాలు.
ఈలాంటి సంఘర్షణలతో కూడిన

సారథీ ఫిలిమ్సు వారి

# పంతులమ్మ

సారథి-జి.రామబ్రహ్మం

నేడే చూడండి!

ఆంధ్రదేశంలో విడుదలయింది



: DISTRIBUTORS :

For Andhra : POORNA PICTURES Bezwada.

For Mysore, Nizam and Ceded Districts : CHANDRA FILMS LTD. Bangalore.

PRODUCTIONS Release

బెజవాడ : లక్ష్మీటాకీస్ కాకినాడ : క్రౌన్ టాకీస్ రాజమండ్రి : రామాటాకీస్
విశాఖపట్నం : పూర్ణాటాకీస్ — విజయనగరం : శ్రీ కృష్ణాటాకీస్

---

నెల్లూరుకు

# కొత్తగా వచ్చింది

# కొహినూరు స్టోర్సు

(హెడాఫీసు : మద్రాసు)

వినాయక సినిమాకు యెదురుగా
ట్రంకురోడ్డు-నెల్లూరు.

అనుకోనంత చవుక!

ఆడవాళ్లకు - మగవాళ్లకు - అందం చేకూరాలంటే
ఉడుపులలోనే వున్నది - ఉత్కృష్టమైన మహిమ!

దీన్నిగుర్తెరిగి ప్రతిమనిషికీ మనసుకు
నచ్చే వస్త్రాలన్నీ తెచ్చియున్నవి.

స్త్రీలకు ప్రత్యేక రకాలు
ఏరి పెట్టియున్నవి. ముందుగా రాండి.

---



శిశు యకృత్ లోదరముకు మందు

బిడ్డల కడుపులలో బిళ్లలను ఏ స్థితిలోనైనను నిశ్చయముగ 3 నెలలలోపల మామందులు కుదుర్చును

వివరములకు
ఏ.శేషయ్య నాయుడు
రిజిష్టరుమెడికల్ ప్రాక్టీషనరు
గూడూరు.
నెల్లూరు

---

## గనో - అరివటి

గనోరియావలన బాధపడువారి పాలిటికిది సంజీవి వంటిది. అపూర్వమైన దేశీయ మూలికలతోను, వంగం. శిలాజిత్తు, కర్పూరం మొదలగు వస్తువులతో చేయబడినది. అతినమ్మకమైన మందని పూచీ యివ్వగలము.

సోలుఏజెంటు:
బి. ఎస్. రంజన్ అండ్ కో.,
పో. బా. 1223, మద్రాసు.

Printer, Publisher and Editor N. V. Rama Naidu, Zamin Ryot Power Press, 168 Dadduvari St., Nellore.